క్లుప్తంగా

మడేలేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే



ఎమ్మెల్యే సత్యంను సన్మానించిన రజకులు

కొండగట్టు: మండలంలోని నాచుపల్లిలో రజక సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీమడేలేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరయ్యారు. అనంతరం స్వామి వారిని దర్శించుకోగా, రజక సంఘ సభ్యులు ఎమ్మెల్యేను సత్కరించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలివేరి నారాయణ గౌడ్,ప్యాక్స్ చైర్మన్ మెన్నేని రాజనర్సింగరావు, పీసీసీ సభ్యుడు మహిపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

జైలులో పరిశుభ్రత పాటించాలి



జైలులో పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ జ్యోతి

జగిత్యాల: జైలులో పరిసరాల పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి అన్నారు. శుక్రవారం డ్రైడేలో భాగంగా సబ్‌జైలును పరిశీలించి మాట్లాడారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోతే డెంగీ, మలేరియా, చికెన్‌గున్యా వంటి వైరల్ ఫీవర్స్ వస్తాయని, జైలులోనైనా సరైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆమె వెంట కమిషనర్ చిరంజీవి ఉన్నారు.

ట్యాంకర్లతో నీటి సరఫరా



నీటిని అందిస్తున్న కౌన్సిలర్ లక్ష్మీనారాయణ

కోరుట్ల: పట్టణంలోని 3 వ వార్డులో ట్రాక్టర్ ట్యాంకర్లతో మంచినీటిని సరఫరా చేస్తున్నారు. మూడు రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా కాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తున్నామని కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ తెలిపారు. పైప్ లైన్ మరమ్మతులు చేపట్టి నీటి సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను కోరారు.

ఎస్‌జీఎఫ్ క్రీడల్లో అల్ఫోర్స్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న నరేందర్ రెడ్డి

మల్యాల: ఎస్‌జీఎఫ్ క్రీడలో ప్రతిభ కనబరిచిన మల్యాల అల్ఫోర్స్ ఎస్ఎస్వీ పాఠశాల విద్యార్థులను అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి అభినందించారు. అండర్-17, అండర్-14 విభాగాల్లో పి.అక్షయ, అఖిల్, కె.అశ్వద్ధామ, బి.అక్షిత్ సాత్విక్, శశాంక్, ఎం.షర్మిల, టి.మనస్విని, శ్రీ చరణ్ పతకాలు సాధించారు. శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పతకాలు సాధించిన విద్యార్థులు, కరాటే మాస్టర్ శ్రీనివాస్‌ను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆచరణతోనే సత్ఫలితాలు



ధ్యానంలో విద్యార్థినులు

జగిత్యాల: నేర్చుకున్న అంశాలను ఆచరణలో పెడితే సత్ఫలితాలు సాధ్యమని రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి మంచాల కృష్ణ అన్నారు. శుక్రవారం ఎస్‌కేఎన్ఆర్ కళాశాలలో ధ్యాన శిక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ధ్యానం వల్ల ఏకాగ్రత పెరుగుతుందని, అవసరం లేదని ఆలోచనలు, ఒత్తిడిని దూరం చేసుకోవడం ఎలాగో తెలుస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అలియా మక్సూద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో కార్తీక మాస పూజలు



పెగడపల్లి: మండల కేంద్రంలోని రాజన్న ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా నిర్వహిస్తున్న ప్రత్యేక పూజలు వైభవంగా సాగుతున్నాయి. శుక్రవారం రాత్రి స్వామివారి అభిషేకం అనంతరం లక్ష్మీనర్సింహస్వామి అవతారంలో శ్రీస్వయంభూ రాజరాజేశ్వరుని అలంకరించారు. లలితా పారాయణం సభ్యులు చేసిన సాముహిక పారాయణంతో ఆలయంలో సందడి నెలకొంది. గుండి వినయ్‌శర్మ ఆధ వర్యంలో ప్రత్యేక పూజలనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

శ్రీసీతారామచంద్రస్వామి కల్యాణం



రాయికల్: మండలంలోని రామాజీపేటలో శుక్రవారం సీతారామచంద్ర స్వామి కల్యాణ మహోత్సవం కనుల పండువగా నిర్వహించారు. వేద పండితులు రాంగోపాలచార్యులు, జగన్నాథచార్యుల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛారణ మధ్య కల్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, జెడ్పీ మాజీ చైర్ పర్సన్ దావ వసంత ఆలయ కమిటీ చైర్మన్ కోల రాజు, సభ్యులు పాల్గొన్నారు.

కనీస వేతనాలు అమలు చేయాలి



ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న అతిథి అధ్యాపకులు

జగిత్యాల: అతిథి అధ్యాపకులకు కనీస వేతనాలు అమలు చేయాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు డిగ్రీ కళాశాలలకు చెందిన అతిథి అధ్యాపకులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో నాలుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో 30 మంది అతిథి అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్నామని, కనీస వేతనం అమలు చేయకపోవడం పట్ల తీవ్రంగా నష్టోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు అంజయ్య, ఉపాధ్యక్షుడు వేణు, కోశాధికారి మల్లేశం, సంయుక్త కార్యదర్శి గట్టయ్య, కార్యదర్శి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యుత్ మోటారు అందజేత

సారంగాపూర్: బీర్‌పూర్ మండలం తాళ్ల ధర్మారంలో తాగునీటి సమస్య పరిష్కరించడానికి ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ 7.5 హెచ్‌పీ విద్యుత్ మోటారు, ఇతర పరికరాలను అందజేసినట్లు మాజీ సర్పంచ్ నల్ల మహిపాల్‌రెడ్డి తెలిపారు. ఎంపీడీవో లచ్చాలు దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతో నాలుగు రోజులుగా ఉన్న తాగునీటి సమస్యను ఎమ్మెల్యే పరిష్కరించినట్లు తెలిపారు.

రైతులకు వెన్నుదన్నుగా సీఎం



రైతులకు కేక్ తినిపిస్తున్న విప్ ఆది శ్రీనివాస్

మేడిపల్లి: రుణమాఫీ చేసి సీఎం రేవంత్ రెడ్డి రైతులకు వెన్నుదన్నుగా నిలిచారని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మండలంలోని దమ్మన్నపేటలో స్థానిక రైతులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కుల గణన దేశంలోనే సాహోసపేత నిర్ణయమన్నారు. కుల గణనతో బీసీలకు ఎంతో మేలని, మేధావులు కూడా కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయంతో ఏకీభవిస్తున్నారన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఏనుగు రమేశ్‌రెడ్డి, సింగిరెడ్డి నరేశ్ రెడ్డి, చేపూరి నాగరాజు, వినోద్, నర్సారెడ్డి, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ మండల కమిటీల నియామకం



నూతన కార్యవర్గ సభ్యులతో విద్యాసాగర్‌రావు

జగిత్యాల: బీఆర్‌ఎస్ జగిత్యాల నియోజకవర్గ మండల కమిటీలను నియమించినట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు తెలిపారు. జగిత్యాల రూరల్ అధ్యక్షుడిగా అయిల్నేని ఆనందరావు, ప్రధాన కార్యదర్శి చిత్తారి శ్రీనివాస్, జగిత్యాల రూరల్ మండల అధ్యక్షురాలు వీర్ల లక్ష్మి, రాయికల్ అధ్యక్షుడిగా మల్లేశం, ప్రధాన కార్యదర్శి రత్నాకర్, రాయికల్ మహిళ అధ్యక్షురాలు స్పందన, ప్రధాన కార్యదర్శి పెంద్రం కవిత, సారంగాపూర్ అధ్యక్షుడిగా తేలు రాజు, ప్రధాన కార్యదర్శి అనంతుల గంగారెడ్డి, బీర్‌పూర్ అధ్యక్షుడిగా నేరెల్ల సుమన్, ప్రధాన కార్యదర్శి ఉయ్యాల కిషన్, జగిత్యాల అర్బన్ మండల అధ్యక్షుడిగా తుమ్మ గంగాధర్, ప్రధాన కార్యదర్శి మునుగోటి లక్ష్మణ్‌రావు, యూత్ అధ్యక్షుడిగా సన్నిత్‌రావును నియమించారు. పార్టీ పటిష్ఠతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు.

డ్రెయినేజీ నిర్మాణ పనులు అడ్డగింత

మెట్‌పల్లి: పట్టణంలోని 18 వార్డు ముస్లింపురాలో మున్సిపల్ నిధులతో చేపట్టిన డ్రెయినేజీ నిర్మాణ పనులను శుక్రవారం స్థానికులు అడ్డుకున్నారు. మాజీ సర్పంచ్ సాంబారి ప్రభాకర్‌కు చెందిన స్థలంలో నుంచి వెళ్తున్న డ్రెయినేజీని మళ్లించాలని గతంలో పాలకవర్గం నిర్ణయం తీసుకుంది. దాని ప్రకారం అధికారులు అక్కడ పనులను ప్రారంభించగా..స్థానికులు వచ్చి అడ్డుకుని అభ్యంతరం వ్యక్తం చేశారు. డ్రెయినేజీని మళ్లిచవద్దని, గతంలో ఉన్న దానినే కొనసాగించాలని డిమాండ్ చేశారు. దీంతో అక్కడ పరిస్థితి ఉద్రిక్తతంగా మారడంతో పనులు నిలిపివేశారు. దీనిపై మున్సిపల్ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి



దుకాణ దారులతో మాట్లాడుతున్న సీఐ

ధర్మపురి: దైవ దర్శనం కోసం వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ధర్మపురి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాంనర్సింరెడ్డి ఆదేశించారు. ధర్మపురి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆలయ సమీపంలోని దుకాణదారులతో శుక్రవారం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఆలయం సమీపంలో ఉన్న దుకాణదారులు తమ సామగ్రిని రోడ్లపై పెట్టడంతో భక్తుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేసిన మార్కింగ్ లోపల తమ సామాగ్రి ఉంచాలని సూచించారు. మార్కింగ్ బయటకు సామాగ్రి పెట్టిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డేరాలతో సీసీ కెమెరాలకు అంతరాయం ఏర్పడుతుందని వాటిని తొలగించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై మహేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

● యువత సన్మార్గంలో ముందుకెళ్లాలి

మల్లాపూర్: యువత, విద్యార్థులు సన్మార్గంలో ముందుకెళ్లాలని బీజేపీ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం క్రీడాకారులకు స్పోర్ట్స్ టీ-షర్టు(జెర్సీ)లను పంపిణీ చేసి మాట్లాడారు. యువత, విద్యార్థుల మానసిక వికాసానికి క్రీడలు దోహదపడుతాయని, చదవుతో పాటు క్రీడల్లోను రాణించాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

●తప్పులు లేకుండా డాటా నమోదు చేయాలి

ఇబ్రహీంపట్నం: సమగ్ర కుటుంబ సర్వే ఫారాలను ఆన్‌లైన్‌లో తప్పులు లేకుండా నమోదు చేయాలని ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని డాటా ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి సమగ్ర కుటుంబ సర్వే స్టిక్కర్లను అతికించడం ముగుసిందని, 9 నుంచి 18 వరకు ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లి సర్వే చేస్తారని, ఈ సర్వే చేసిన ఫారాలను గ్రామాల వారిగా మండల పరిషత్ కార్యాలయంలో డాటా ఆపరేటర్లు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

● జీపీ ట్రాక్టర్లకు జీపీఎస్ ట్రాకింగ్

ఇబ్రహీంపట్నం: మండలంలోని 17 గ్రామపంచాయతీ కార్యాలయాలకు చెందిన ట్రాక్టర్లకు శుక్రవారం రైతు వేదిక వద్దకు జీపీఎస్ ట్రాకింగ్ పరికరాలు అమర్చారు. దీంతో ట్రాక్టర్ ప్రతి రోజు ఎటు తిరుగుతుంది, ఎన్ని కిలోమీటర్లు తిరుగుతుంది, గ్రామపంచాయతీ పరిధిలోనే తిరుగుతుందా, ప్రైవేట్ పనులకు ఉపయోగిస్తున్నారా అన్ని తెలుసుకోవచ్చని ఎంపీడీవో చంద్రశేఖర్ పేర్కొన్నారు.

గౌడ కులస్తుల సంక్షేమానికి కృషి చేయాలి

మల్లాపూర్: గౌడ కులస్తుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొడూరి పరశురామ్‌గౌడ్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మండలంలోని ముత్యంపేటకు చెందిన గొల్లపెల్లి రామాగౌడ్‌ను నియమిస్తూ ఉత్తర్వులు అందించారు. గౌడ కులస్తుల హక్కుల కోసం పోరాడాలని సూచించారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర బాధ్యులందరికీ రామాగౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పకడ్బందీగా న్యాస్ నమూనా పరీక్ష

బుగ్గారం: విద్యార్థుల సామర్థ్యాలు తెలుసుకునేందుకు మండలంలోని అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లో న్యాస్ నమూనా పరీక్ష శుక్రవారం పకడ్బందీగా నిర్వహించినట్లు మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని పలు పాఠశాలల్లో జరుగుతున్న పరీక్ష తీరుతెన్నులను ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రతీ ఏడాది ప్రభుత్వం జాతీయ సాధన సర్వే (న్యాస్) పరీక్ష నిర్వహిస్తుందని తెలిపారు. ఈ ఏడాది మూడుసార్లు న్యాస్ పరీక్షను నిర్వహించాలని నిర్ణయించదన్నారు. ఇప్పటికే రెండు నమూనా పరీక్షలు పూర్తికాగా శుక్రవారం మండలంలోని ప్రాథమిక,ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో 3,6,9 తరగతుల విద్యార్థులకు మూడో పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఆర్‌పీ పురుషోత్తం, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

కోరుట్ల రూరల్: మండలంలోని మోహన్‌రావుపేట శివారులో శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో సంగెం గ్రామానికి చెందిన గుంటి మనోజ్ (18) అనే యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం గుంటి మనోజ్ తన ద్విచక్ర వాహనంపై కోరుట్ల వైపు నుంచి మోహన్‌రావుపేట వెళ్తుండగా మార్గ మధ్యలో వాహనంలో పెట్రోల్ కోసం పెట్రోల్ బంక్‌లోకి వెళ్తుండగా స్కూల్ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మనోజ్‌కు తీవ్ర గాయాలు కాగా, అంబులెన్స్‌లో కోరుట్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

సారంగాపూర్: మండలంలోని లక్ష్మీదేవిపల్లిలో శుక్రవారం సారంగాపూర్ పోలీసులు అక్రమంగా తరలిస్తున్న 22 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకుని కేసు నమోదు చేశారు. ఎస్సై దత్తాద్రి కథనం ప్రకారం పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు లక్ష్మీదేవిపల్లి శివారులో ఓ వ్యాన్ అనుమానాస్పందంగా కనిపించడంతో వ్యాన్‌ను ఆపి చూడగా కొడిమ్యాల మండలం పూడూరు గ్రామానికి చెందిన వానరసి ప్రభాకర్ వ్యాన్‌లో రేషన్‌బియ్యం తరలిస్తున్నట్లు గుర్తించారు. వాహనాన్ని స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించి, ప్రభాకర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సైబర్ మోసగాళ్లతో అప్రమత్తంగా ఉండాలి

మల్యాల: ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సామాజిక సర్వేలో భాగంగా కొంతమంది అపరిచుతులు, సైబర్ నేరగాళ్ల ఇళ్లకు వచ్చే అవకాశం ఉందని, వారిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల ఎస్సై నరేశ్‌కుమార్ అన్నారు. సైబర్ నేరగాళ్లు సర్వే పేరిట వచ్చి, ఆధార్‌కార్డులు, బ్యాంక్ పాస్‌పుస్తకాలు అడిగితే ఇవ్వొద్దని, ఫోన్ నంబర్ ఇవ్వాలని, ఓటీపీ చెప్పాలని అడిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలి

మల్లాపూర్: కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది తలెత్తకుండా చూడాలని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అంతడుపుల పుష్పలత అన్నారు. మండలంలోని వేంపల్లి, వెంకట్రావ్‌పేట, వాల్గొండ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం కిసాన్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతిరెడ్డితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం దేవరాజు, సీసీలు లక్ష్మీరాజం, రాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఇట్టెడి నారాయణరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: మండలంలోని వర్షకొండలో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకట్‌రెడ్డి, ఎప్పీవో చైర్మన్ అబ్బిడి రాజారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎప్పీవో డైరెక్టర్లు దేవదాస్, రాజు, భూమారెడ్డి, మాజీ సర్పంచ్ దోంతుల శ్యామల, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శంకర్, సీఈవో శ్రీధర్, రైతులు పాల్గొన్నారు.



కథలాపూర్: మండలంలోని తాండ్రాలలో ఊర చెరువు తూం లీకేజీతో నీరంతా వృథాగా పోతోంది. ఈ ఏడాది కురిసిన వర్షాలకు చెరువులో పుష్కలంగా నీళ్లు చేరాయని, తూం లీకేజీతో నీరు బయటకు వెళ్లిపోవడంతో చెరువులో నీళ్లు అడుగంటిపోయే ప్రమాదముందని రైతులు అంటున్నారు. చెరువు సమీపంలోని భూములకు యాసంగి పంటలకు నీరందక ఎండిపోతాయని రైతులు వాపోతున్నారు. తూం లీకేజీకి త్వరగా మరమ్మతు చేయించాలని రైతులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
ప్రశాంత్,నీటిపారుదల డీఈ,వేములవాడ డివిజన్ సెల్ నంబర్:8074092371

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



కోరుట్లలో పూజలు చేస్తున్న నాయకులు



ధర్మపురిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



మెట్‌పల్లిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



రాయికల్‌లో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

కోరుట్ల/కోరుట్ల రూరల్/ధర్మపురి/మెట్‌పల్లి/రాయికల్/మల్యాల/కథలాపూర్/పెగడపల్లి/బుగ్గారం/ఇబ్రహీంపట్నం/మల్లాపూర్/సారంగాపూర్/కొండగట్టు: సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పలు చోట్ల కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

సమాచారం

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం పొలాస సబ్‌స్టేషన్, లక్ష్మీపూర్ సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో శనివారం మధ్యాహ్నం 3.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఏఈ సుందర్ తెలిపారు. చల్‌గల్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఏఈ శ్రీధర్ తెలిపారు.

టౌన్-1 పరిధిలోని ఏరియాల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈ రాజిరెడ్డి తెలిపారు.

టౌన్-3 పరిధిలోని ఏరియాల్లో ఉదయం 9 గంటల నుంచి 11 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఏఈ ఎండీ.రహీం తెలిపారు.

మెట్‌పల్లి: పట్టణంలోని రాంనగర్, కళానగర్, ఆదర్శనగర్, టీచర్స్ కాలనీ, దీన్‌దయాళ్‌నగర్, బాలకృష్ణనగర్, దుబ్బవాడ, రేగుంట, వెంకట్రావ్‌పేట, కొత్త బస్టాండ్ ప్రాంతాల్లో శనివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ రవి తెలిపారు.

పెగడపల్లి: మండలంలోని పెగడపల్లి, నామాపూర్, మ్యాకవెంకయ్యపల్లి, నరసింహునిపేట, వెంగళాయిపేట గ్రామాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ వెంకట్‌రెడ్డి తెలిపారు.

ఇబ్రహీంపట్నం: మండలంలోని గోదూర్, వేములకుర్తి సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సతీశ్ శుక్రవారం తెలిపారు.

మల్యాల: మండలంలోని మల్యాల, తక్కళ్లపల్లి సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో ఉదయం 9.30గంటల నుండి మధ్యాహ్నం 12.30గంటల వరకు, కొండగట్టు, మద్దుట్ల సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో మధ్యాహ్నం 12.30గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు అధికారులు తెలిపారు.

నేడు,రేపు ప్రత్యేక ఓటరు నమోదు

కోరుట్ల రూరల్: ప్రత్యేక ఓటరు నమోదు శని, ఆదివారాల్లో నిర్వహిస్తున్నామని తహసీల్దార్ కిషన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 2025 1 వ తేదీ నాటికి 18 ఏళ్లు నిండనున్న యువతీ, యువకులు, ఆ పైబడి వయసు ఉండి ఇప్పటి వరకూ ఓటు నమోదు కాని వారు కాని ఓటు హక్కు నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. మండలంలోని 89 పోలింగ్ స్టేషన్లలో బూత్ లెవల్ అధికారులు ఓటరు లిస్టుతో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ అందుబాటులో ఉంటారని తహసీల్దార్ తెలిపారు.

చెక్కులు పంపిణీ

కథలాపూర్: మండలంలోని భూషణరావుపేటలో ముగ్గురికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మండల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన బద్దం రాజారెడ్డికి రూ. 60 వేలు, యోగేశ్‌కు రూ. 60 వేలు, గోపిడి దైవంకు రూ. 35 వేలు చెక్కులను అందించారు. కార్యక్రమంలో వండల కాంగ్రెస్ నాయకులు గడ్డం చిన్నారెడ్డి, వాకిటి రాజారెడ్డి, కొత్తపెల్లి శ్రీనివాస్,పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

ధర్మపురి: మండలంలోని నేరెల్ల గ్రామానికి చెందిన కొక్కుల మల్లవ్వ మృతి చెందగా, స్థానిక హెల్పింగ్ హాండ్స్ సహకారంతో అంత్యక్రియలకు రూ. 6300 ఆర్థిక సాయం అందజేసారు. కార్యక్రమంలో సభ్యులు జాజాల రమేశ్ తదితరులున్నారు.